# దివ్యాంగ బాలుడికి ఆర్థిక సాయం చేసిన కలెక్టర్ గరిమ అగ్రవాల్



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : వినికిడి సమస్యతో బాధపడుతున్న దివ్యాంగ బాలుడికి ప్రత్యేక వినికిడి యంత్రం కోసం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ 75 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగ బాలుడు సాత్విక్ పుట్టుకతోనే వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు. బాలుడికి మెరుగైన వినికిడి సామర్థ్యం కల్పించేందుకు ప్రత్యేక వినికిడి యంత్రం అవసరమని ఆర్థిక పరిస్థితుల కారణంగా దానిని సమకూర్చుకోవడం కష్టంగా ఉందని కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. ధరఖాస్తుకు స్పందించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్ బాలుడికి ప్రత్యేక వినికిడి యంత్రం కోసం రూ.75 వేల చెక్కును అందజేశారు. చదువులో రాణించాలని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని బాలుడికి సూచించారు. చక్కగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తమ సమస్యకు స్పందించి తమకు ఆర్థిక సహాయం అందజేసిన కలెక్టర్‌కు కుటుంబ సభ్యులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం తదితరులు ఉన్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 16 అక్టోబరు, 2026 | పేజీలు : 08


# వ్యవసాయ అధికారుల పదోన్నతులకు మార్గం సుగమం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు టిఎడిఎ ప్రతినిధుల కృతజ్ఞతలు



ప్రజాపక్షం/ధర్మపురి : వ్యవసాయ శాఖలో అర్హులైన అధికారుల పదోన్నతులకు అడ్డంకిగా ఉన్న న్యాయపరమైన సమస్య పరిష్కారమై, పదోన్నతుల ప్రక్రియకు మార్గం సుగమం కావడంపై తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ (టిఎడిఎ) హర్షం వ్యక్తం చేసింది. ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను అసోసియేషన్ ప్రతినిధులు ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కలుసుకుని శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.వ్యవసాయ అధికారుల పదోన్నతులకు సంబంధించి మెరిట్ వర్సెస్ రోస్టర్ సీనియారిటీ కేసులో హైకోర్టు విధించిన స్టే ఎత్తివేతకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఉద్యోగుల్లో విశ్వాసాన్ని పెంచాయని టిఎడిఎ ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మహిళా అధికారులకు న్యాయం జరిగేలా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఉన్నతాధికారులతో సమన్వయం చేస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో ప్రభుత్వం ఉద్యోగుల పదోన్నతుల సమస్యపై స్పందించిందని పేర్కొన్నారు. అర్హత, సీనియారిటీ, రోస్టర్, నిబంధనలు, సామాజిక న్యాయ సూత్రాలకు అనుగుణంగా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా టిఎడిఎ రాష్ట్ర ప్రతినిధులతో పాటు కరీంనగర్,మంచిర్యాల, సిద్దిపేట, జగిత్యాల, నిర్మల్, మెదక్, సిరిసిల్ల జిల్లాల ప్రతినిధులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. పదోన్నతుల సమస్య పరిష్కారానికి చొరవ చూపినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిఎడిఎ రాష్ట్ర అధ్యక్షుడు సల్మాన్ నాయక్, జనరల్ సెక్రటరీ జె. తిరుపతి నాయక్,ట్రెజరర్ మధుమోహన్, జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఏడీఏ రామచందర్‌తో పాటు నిశాంత్, అనిల్, అంజిత్, ఖాదర్, తిరుమల్, సురేందర్, పరశురాం రెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత శిక్షణ తరగతులను
# సద్వినియోగం చేసుకోవాలి




జర్మనీ భాష శిక్షణ తరగతులను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాపక్షం/నిజామాబాద్: జర్మనీ దేశంలో ఆకర్షణీయమైన వేతనాలతో కూడిన ఉద్యోగాలు పొందేందుకు వీలుగా అర్హులైన యువతీ, యువకులకు ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ద్వారా ఉచితంగా అందిస్తున్న జర్మనీ భాష శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఐటిఐలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను కలెక్టర్ గురువారం లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. జర్మనీలో నర్సింగ్, కార్పెంటర్, ఫిజియోథెరపీ వంటి అనేక రంగాలలో విస్తృత ఉద్యోగావకాశాలు ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ దేశంతో ఉద్యోగాల కల్పన కోసం ఒప్పందం చేసుకుందని తెలిపారు. ఇందులో భాగంగానే అర్హులైన వారికి ఉచితంగా జర్మనీ భాషలో శిక్షణనందించేందుకు ఈ తరగతులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మూడు నెలల పాటు శిక్షణనందించిన మీదట ఉత్తీర్ణులైన వారికి వీసాను సమకూర్చి జర్మనీ దేశంలో ఆకర్షణీయమైన వేతనంపై ఉద్యోగావకాశాలు కల్పించటం జరుగుతుందన్నారు. మూడు నెలల పాటు కొనసాగే శిక్షణ తరగతులను క్రమం తప్పకుండా హాజరవుతూ చక్కటి ప్రావీణ్యం సాధించాలని సూచించారు. తాము పనిచేసే ఉద్యోగాలలో రాణించాలంటే భాషపై పట్టు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే విధుల్లో రాణించగలుగుతారన్నారు. కెరీర్‌లో చక్కటి ఎదుగుదలకు భాషా ప్రావీణ్యం ఎంతో దోహదపడుతుందని, మానసిక వృద్ధికి కూడా ఉపకరిస్తుందన్నారు. కలెక్టర్‌గా ఈ ప్రాంత ప్రజలకు సమర్థవంతంగా సేవలందించాలనే తపనతో తాను కూడా తెలుగు నేర్చుకున్నానని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారలందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన, శిక్షణాధికారిని విజేత, బాల బాలికల ఐటిఐ ప్రిన్సిపాల్స్ యాదగిరి, విద్యాసాగర్, జర్మనీ భాషా బోధకుడు ధీరజ్, స్థానిక కార్పోరేటర్ జగదీష్ కులకర్ణి పాల్గొన్నారు.

### రీసర్వేను
# నిబంధనల ప్రకారం నిర్వహించాలి

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రీసర్వే కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన రీసర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి రీసర్వే బృందంలో ఇన్చార్జి అధికారి ,గ్రామ పరిపాలన అధికారి, సర్వేయర్, లైసెన్స్‌డ్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.రీసర్వే నిర్వహించడానికి ముందుగా సంబంధిత భూములకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను రైతులకు ముందస్తుగా తెలియజేయాలని తెలిపారు. సర్వే నిర్వహించే తేదీ, సమయం గురించి రైతులకు సమాచారం అందించి, వారి సమక్షంలోనే రీసర్వే ప్రక్రియను చేపట్టాలని సూచించారు.భూముల వాస్తవ విస్తీర్ణం, సరిహద్దులు, హద్దులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి హద్దులను కచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే సమయంలో గుర్తించిన వివరాలను నిబంధనల ప్రకారం రికార్డుల్లో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.రీసర్వే ప్రక్రియలో భూములకు సంబంధించిన వివరాలు, రికార్డులను జాగ్రత్తగా పరిశీలించాలని, హద్దులకు సంబంధించి ఏవైనా తేడాలు లేదా సందేహాలు గుర్తించినట్లయితే నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.రైతులకు రీసర్వే ప్రక్రియపై అవసరమైన అవగాహన కల్పిస్తూ, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని తెలిపారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, రీసర్వే ప్రక్రియను నిర్ణీత కార్యాచరణ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వం స్పష్టమైన హద్దులతో కూడిన ఆధార్ తరహా ప్రత్యేక భూధారణ సంఖ్యను భూములకు కేటాయించే విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. భూముల వివరాల్లో కచ్చితత్వం, పారదర్శకత పెంపొందించేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే డి.సోమేశ్వర్, రీసర్వేకు సంబంధించిన నాయిబ్ తహసీల్దార్లు,లైసెన్స్‌డ్ సర్వేయర్లు,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** కష్ట సమయంలో పేదవారికి అండగా నిలిచి వారికి మేమున్నామనే భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ ఒడితెల ప్రణవ్ అన్నారు. గురువారం మన ఊరుమన కాంగ్రెస్‌మన ప్రణవ్ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండల పరిధిలోని మాచనపల్లి, జగ్గయ్యపల్లి, కోరపల్లి, విలాసాగర్, నగురం, వావిలాల, నాగంపేట, శాయంపేట, మడిపల్లి గ్రామాల్లో 8 లక్షల విలువ చేసే 17 చెక్కులను నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారుత పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆదుకుంటున్నామని అన్నారు. గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు వివిధ సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మండల అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు, ప్రజా ప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్, సీనియర్ నాయకులు, బీసీ, ఎస్సీ, మైనార్టీ, యూత్, యువజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలి**

నియోజకవర్గంలోని ప్రజలందరిపై దుర్గామాత అమ్మవారి కృప ఉండాలని అమ్మవారి దయవల్ల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ

## ఆరవ డివిజన్ జనగామ ప్రధాన రోడ్డుకు లైట్లు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామలో గత ఆరు నెలల క్రితం వేసిన ప్రధాన రోడ్డుకు ఇరువైపులా లైట్లు ఏర్పాటు చేయాలని సీపీఐ ఆరవ డివిజన్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జనగామ ప్రధాన రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని,కానీ అధికారులు,ప్రజాప్రతినిధులు ఇంతవరకు సమస్య పరిష్కారంపై నిర్లక్ష్యం వహించడం డివిజన్ ప్రజలకు అన్యాయం చేయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన రోడ్డుకు లైట్లు లేకపోవడం వల్ల ప్రజలు రాత్రి పూట తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.కనుక మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,మేయర్ స్పందించి జనగామ ప్రధాన రోడ్డుకు ఇరువైపులా వెంటనే లైట్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOMCOM) ద్వారా పెద్దపల్లి జిల్లాకు చెందిన అర్హులైన నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఒమన్, బహ్రెయిన్,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (అబుదాబి),కువైట్, ఖతార్ దేశాల్లో వివిధ రంగాలకు సంబంధించిన ఉద్యోగాలకు అర్హతలు, అనుభవం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.వివిధ దేశాల్లో అందుబాటులో ఉన్న విదేశీ ఉద్యోగావకాశాల వివరాలు ఒమన్ దేశంలో అగ్రికల్చర్ వర్కర్ విద్యా అర్హత: పదవ తరగతి,ఇంటర్మీడియట్ , డిప్లొమా , బహ్రెయిన్ లో లాస్ రికవరీ సూపర్వైజర్ విద్యాఅర్హత: ఏదైనా డిగ్రీ ,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అబుదాబిలో పైప్‌లైన్ రిపేర్ , ఇంటెగ్రిటీ ఎక్విప్‌మెంట్ , విద్యా అర్హత బిఇ మెకానికల్ అనుభవాన్ని డ్రిల్లింగ్ ,డౌన్‌హోల్, కంప్లీషన్ టూల్స్, విద్యా అర్హత బిఇ మెకానికల్ ,కువైట్ లో సూపర్‌వైజర్, కెమిస్ట్ విద్యా అర్హత బీఎస్సీ డిప్లొమా ,ఖతార్ లో నర్స్ టెక్నీషియన్, నర్సింగ్ లైసెన్స్‌డ్ ప్రాక్టీషనర్ నర్స్, విద్యా అర్హత సంబంధిత నర్సింగ్ అవసరమైన ప్రొఫెషనల్ లైసెన్స్ మరిన్ని వివరాల టామ్ కామ్ హెల్ప్‌లైన్ నంబర్లలో 08035524946, 04023342040 సంప్రదించవచ్చని, జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువత తమ విద్యార్హతలు, అనుభవానికి తగిన ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 23న కలెక్టరేట్‌ల ఎదుట బిజెపి భారీ ధర్నా



**ప్రజాపక్షం/కరీంనగర్:** చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు రైతాంగం తీవ్ర అల్లాడి పోతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టరేట్ ఎదుట భారీ ఆందోళన కార్యక్రమానికి బిజెపి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు గురువారం కరీంనగర్‌లోని రాజశ్రీ గార్డెన్‌లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి బీజేపీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు సాయిని మల్లేశం, రెడ్డబోయిన గోపి, కరీంనగర్ జిల్లా ప్రబారి శాంతి కుమార్, సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి మోహన్ రెడ్డి, మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కనబోయిన ఓదేలు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కోమల ఆంజనేయులు హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అప్రకటిత విద్యుత్ కోతలు, సాగునీరు అందక పంటలు ఎండిపోతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని సమావేశంలో నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే క్రమంలో ఈ నెలాఖరులో పోలింగ్ కమిటీ బాధ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో కార్యకర్తలు మరింత చురుగ్గా పనిచేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

## అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం




**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** భారతరత్న అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయని బిజేపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం అన్నారు. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బిజేపి మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని పార్లమెంట్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాయిని మల్లేశం అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం, ఎండి ముజీబ్‌లు మాట్లాడుతూ డా.ఏపీజే అబ్దుల్ కలాం కేవలం ఒక శాస్త్రవేత్త మాత్రమే కాదని కోట్లమంది యువతకు రోల్ మోడల్, నిరుపమాన దేశభక్తుడని కొనియాడారు. దేశ ప్రగతికి యువత శక్తి ఎంతో కీలకమని నమ్మిన కలాం విద్యార్థుల్లో ఉన్నతమైన ఆలోచనలు నింపడానికి తన జీవితాంతం కృషి చేశారన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ దేశాభివృద్ధికి తమవంతు కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాలి అని పిలుపునిచ్చారు. దేశానికి రాష్ట్రపతిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజేపి నాయకులు సమీయుల్లా అహ్మద్, సైద్ ఫయాజ్, అబూ బకర్, అమెర్, రౌఫ్ పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** పదోన్నతులు పొంది నెలలు గడుస్తున్నప్పటికీ సంబంధిత ఉపాధ్యాయులను నూతన పాఠశాలలకు రిలీవ్ చేయకపోవడం వల్ల పరిపాలనా పరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్ బోయన్నగారి నారాయణ పేర్కొన్నారు. గురువారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఈవో జె.విజయసాగర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ప్రాథమిక ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందిన పలువురు ఉపాధ్యాయులు ఎస్‌జిటి ఉపాధ్యాయుల కొరత కారణంగా ఇప్పటికీ పాత పాఠశాలల్లోనే కొనసాగుతున్నారని తెలిపారు. జిల్లాలో 80కిపైగా ఎస్‌జిటి పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఈ ఖాళీల కారణంగా విద్యార్థుల బోధనాభ్యసన ప్రక్రియను ఏలాంటి ఆటంకం కలగకుండా నిబంధనల ప్రకారం విద్యా వాలంటీర్లను నియమించి తాత్కాలికంగా ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులను వారి నూతన పాఠశాలలకు వెంటనే రిలీవ్ చేయడంతో పాటు ఎస్‌జీటీ ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు తగిన చర్యలు తీసుకోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని టిఆర్‌టిఎఫ్ జిల్లా తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేశ్, తంగల్లపల్లి మండల అధ్యక్షులు బూట్ల శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు గుగులోత్ రమేశ్ నాయక్, టిఆర్టిఎఫ్ నాయకులు గోలి రాధాకిషన్, గాంజరి విష్ణు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ పోటీలకు ఆహ్వానం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్ల కోసం ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో, సమాజ రక్షణలో విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన అమర పోలీసుల సేవలు,త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21న పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల సేవలు,త్యాగాలు, విధి నిర్వహణలో వారి ప్రతిభను ప్రతిబింబించేలా ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు పోలీసులకు సంబంధించిన అంశాలపై తీసిన మూడు ఫోటోలు, మూడు నిమిషాలకు మించని ఒక షార్ట్ ఫిలింను సమర్పించాలి. ఫోటోలు 10×8 అంగుళాల పరిమాణంలో ఉండాలి. షార్ట్ ఫిలింను పెన్‌డ్రైవ్‌లో పూర్తి వ్యక్తిగత వివరాలతో పాటు ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోగా రామగుండం పోలీస్ కమిషనరేట్‌లోని స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో అందజేయాలి. కమిషనరేట్ స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ ఫోటోలు, మూడు ఉత్తమ షార్ట్ ఫిలిమ్స్‌ను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసి హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి పంపించనున్నట్లు సీపీ తెలిపారు. యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సృజనాత్మకతను ప్రదర్శించాలని, పోలీసుల సేవలు,త్యాగాలను సమాజానికి చాటిచెప్పేలా అద్భుతమైన ఫోటోలు, షార్ట్ ఫిలిమ్స్ రూపొందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు.

## భూపాలపట్నంలో భూ భారతి, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/చొప్పదండి:** మండలంలోని భూపాలపట్నం గ్రామంలో గురువారం రోజున భూ భారతి రీ సర్వే, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ సంజీవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ పి.నవీన్ కుమార్ మాట్లాడుతూ రేషన్ సరుకులు తీసుకోవడానికి లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతగానో దోహదపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ రావు, డిప్యూటీ తహసీల్దార్ రమణయ్య, శ్రీనివాస్ రెడ్డి, చందు, గంగయ్య, రాజేందర్ రెడ్డి, వెంకటేశ్, సుధాకర్ గౌడ్, డేవిడ్, నరేశ్, కిట్టు గౌడ్,మల్లేశం, చందు గౌడ్, శ్రీనివాస్, త్రిపాల్ సింగ్, తిరుపతి, జెట్టి శ్రీనివాస్, మమత, ఏఈవో సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక గర్జనా.. కల్వకుంట్ల కుటుంబ భజనా..?

**ప్రజాపక్షం/అంతర్గాం :** గోదావరిఖనిలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన కార్మిక సింహ గర్జన సభపై డీసీసీ అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ తీవ్ర విమర్శలు చేశారు. కార్మికుల సమస్యలపై గర్జిస్తామని చెప్పి,గతంలో ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పకుండా ప్రజలను మభ్యపెట్టడం సరికాదన్నారు. ఓపెన్‌కాస్ట్‌పై గతంలో చేసిన ప్రకటనలకు కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికుల గొంతు వినిపించాల్సిన సభలో స్థానిక నాయకులకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. దళిత, బహుజన నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వకుండా అణచివేయడం సరైంది కాదన్నారు. అధికారం కోల్పోయినా అహంకారం వీడలేదని విమర్శించిన మహేష్,ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## అనారోగ్యంతో వీవింగ్ మిల్లు కార్మికుడి మృతి

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో మూతపడిన వీవింగ్ మిల్లు కార్మికుడు, బర్మా కాందిశీకుడు జలుగుల గున్నయ్య(72) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. మిల్లు యాజమాన్యం నుంచి గున్నయ్యకు బకాయి వేతనాలు రావాల్సి ఉండగా, మూడు దశాబ్దాలు అవుతున్న చెల్లించలేదు. ఇదే ఆవేదనతో అతడు మంచాన పడి మరణించినట్లు బర్మా, శ్రీలంక కాందిశీకుల సంక్షేమ సంఘం నాయకులు ఈ.రవీందర్ కుమార్, జె.రామారావు, ఎండి.తాజోద్దీన్, ఎ.నరసింహులు, ఆర్.శోభన్ బాబులు తెలిపారు.ఇప్పటికైనా వీవింగ్ మిల్లు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఎల్‌నినో ప్రభావం, యాసంగి సాగు ప్రణాళికపై అవగాహన

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని పుట్నూర్ రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావం, యాసంగి సాగు ప్రణాళికపై గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచి తోట ప్రశాంత్ మాట్లాడుతూ, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రాబోయే యాసంగి సీజన్‌కు అవసరమైన విత్తనాలను ముందస్తుగా తమ వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. నీటి వృథాను అరికడుతూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేందుకు తీసుకోవాల్సిన వ్యవసాయ జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రోత్సాహక కార్యక్రమం, రైతు రిజిస్ట్రీ



నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి కె.శ్రీకాంత్,పలువురు రైతులు పాల్గొన్నారు.

## కుంకుమ పూజలు, అన్నదానం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలోని దుర్గాదేవి సేవాసమితి శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారంలో గురవారం భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలో పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నంది కిషన్ దంపతులు కుంకుమ పూజలో పాల్గొని, అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుండారపు కృష్ణారెడ్డి, వరుస కృష్ణ హరి, సర్పంచ్ నర్సింలు, తోట ఆగయ్య, దుర్గాభవాని సేవాసమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో వైభవంగా సహస్ర దీపాలంకరణ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద దుర్గాదేవి మండపం ఆవరణలో దుర్గా కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు అమ్మవారికి చక్కెరతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమ్మెట అనిల్ బృందం కొల్హాపూర్‌లో కొలువైన మహాలక్ష్మి అమ్మవారి రూపాన్ని వివిధ రంగులతో అద్భుతంగా తీర్చిదిద్దగా,మహిళలు,కమిటీ సభ్యులు వెలిగించిన దీపాల కాంతులతో అమ్మవారి రూపం దేదీప్యమానంగా వెలిగిపోయింది.ఈ కార్యక్రమంలో దుర్గా కమిటీ అధ్యక్షుడు గూడ రాజారెడ్డి, రాజారెడ్డి, ధనుంజయ్, రామ్ కుమార్, దుర్గా కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్కందమాతగా దర్శనమిచ్చిన అమ్మవారు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో శ్రీ దుర్గా భవాని ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం అమ్మవారు స్కందమాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ విశేష పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు, భవాని దీక్షాపరులు అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్కందమాత రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడానికి, శ్రీరాములపల్లి తో పాటు చుట్టూ పక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తులందరూ లైన్లలో నిలబడి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో అమ్మవారి స్మరణలతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో కోలాహారంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భవాని దీక్షాపరులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి పథకం ఆడబిడ్డలకు వరం



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం వరం లాంటిదని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా మండల వ్యాప్తంగా 28 మంది లబ్ధిదారులకు మంజూరైన 28,03,248 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల జారీ విషయంలో ఎవరు డబ్బులు డిమాండ్ చేసిన తన దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు.కళ్యాణ లక్ష్మి వెరిఫికేషన్ సమయంలో అధికారులు సంతకాల విషయంలో జాప్యం చేస్తుండడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణమే అధికారులు సమస్యపై దృష్టి సారించి లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచులు చిట్యాల లక్ష్మణ్ తోట శ్రీనివాస్, ఏలేటి వెంకట్ రెడ్డి, రోండ్ల రాజేశ్వరి రాజారెడ్డి, డప్పుల పద్మ నరసయ్య, బైరి రవికుమార్, న్యామతాబాద్ రాజు,క్యాతాం నరేష్ రెడ్డి,లింగస్వామి కొంపల్లి రాజు ఉయ్యాల లక్ష్మణ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి బోనాల ఉత్సవాలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శ్రీ నవదుర్గ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారు శ్రీ లలితా మాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆకుపచ్చ రంగు చీరలో విశేషంగా అలంకరించిన అమ్మవారిని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ప్రధానా ర్చకులు,బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యుల పర్యవేక్షణలో ఉదయం నుంచే విశేష పూజలు ,హోమాలు ,లలితాత్రి శతీ స్తోత్ర పారాయణం,పంచదాక్షరిమహా మంత్ర హవనం శాస్త్రోక్తంగా సాగాయి .ఈ సందర్భంగా అమ్మవారికి ఇష్టమైన ,గూడ అన్నము ,చక్కెర పొంగలి,మినప గారెలు భక్తులు నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం వేళ మహిళలు ఉపవాస దీక్షలతో భక్తిశ్రద్ధలతో బెల్లం బియ్యంతో వండిన బోనాలను తలపై ఎత్తుకుని డప్పు చప్పుళ్ల మధ్య, మంగళ హారతులతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.యువతులు,చిన్నారులు వివిధ వేషధారణలతో డప్పు వాయిద్యాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ అలరించారు.మహిళలు అమ్మవారికి బోనాలు,ఒడిబియ్యం సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల కోలాహలం,డప్పు చప్పుళ్లతో లక్ష్మీపూర్ గ్రామం మొత్తం ఆధ్యాత్మిక, పండగ వాతావరణంతో ఉత్సాహభరితంగా మారింది.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు,భవానీ దీక్షాపరులు,మహిళలు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓడేడు మానేరు వంతెన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

**ప్రజాపక్షం/ముత్తారం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,పెద్దపల్లి జిల్లాలను అనుసంధానించే ఓడేడు–గరిమిళ్లపల్లి మానేరు వంతెన సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఓడేడు గ్రామ ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం ఓడేడు గ్రామ యువతతో కలిసి ఆయన వంతెన సమస్యపై నిరసన గళాన్ని వినిపించారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ ఈ వంతెన రెండు జిల్లాల ప్రజల రాకపోకలతో పాటు విద్యార్థులు, రైతులు,ఉద్యోగులు, అత్యవసర వైద్య సేవలకు ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు.వంతెన సమస్య వల్ల నిత్యం వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**శిలాఫలకం సాక్షిగా పదేళ్ల నిరీక్షణ :** మంధనిఓడేడు రోడ్ కి.మీ. 19/6 వద్ద మానేరు నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 04082016 నాడు అప్పటి రహదారులు మరియు భవనముల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. రూ. 4740.00 లక్షల (రూ. 47.40 కోట్లు) అంచనా వ్యయంతో ప్లాన్ (ప్లాన్) గ్రాంటు కింద ఈ పనులను ప్రారంభించారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో అప్పటి ముఖ్య అతిథులుగా నాటి శాసన సభాధ్యక్షులు సిరికొండ మధుసూదనా చారి, ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్, మంథని శాసన సభ్యులు పుట్ట మధుకర్,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. శంకుస్థాపన జరిగి పదేళ్లు గడుస్తున్నా, నేటికీ ఈ వంతెన నిర్మాణం పూర్తికాకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఓడేడు గ్రామ యువత ఎర్రబెల్లి హరీష్ రావు, మ్యారడగొండ మధు, నరేడ్ల క్రాంతి,నరేడ్ల శివ, నరేడ్ల గంగారాం,మ్యారడగొండ రాజుకుమార్,మహమ్మద్ నయీమ్,బోయిని పవన్,అదిల్,పాల్గొన్నారు.



## టిఒఎస్ఎస్ ఎస్ఎస్, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతం

### జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ,సెకండ్ స్కూల్ సర్టిఫికెట్ , ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 02 కేంద్రాలలో టిఒఎస్ఎస్ ఎస్ఎస్ ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పరీక్షలలో ఉదయం 10వ తరగతి పరీక్షలకు గాను 64మంది అభ్యర్థులకు 53 మంది అభ్యర్థులు (83%) హాజరయ్యారని, ఇంటర్మీడియట్ పరీక్షలకు 104 మంది అభ్యర్థులకు గాను 88 మంది (85%) హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం జరిగిన పదవ తరగతి పరీక్షలకు (03) ముగ్గురు అభ్యర్థులకు గాను(2)ఇద్దరు అభ్యర్థులు (67%) హాజరయ్యారు.ఇంటర్ పరీక్షలకు 11 మంది అభ్యర్థులకు గాను(7) మంది అభ్యర్థులు (64%) హాజరయ్యారు.ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/పాలకుర్తి :** హనుమకొండలో జరిగే అండర్13 బాలుర తెలంగాణ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ ఐ.ఎమ్.ఎస్.ఎస్. పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు హనుమకొండలో జరగనున్న అండర్13 బాలుర తెలంగాణ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొనేందుకు పాఠశాలకు చెందిన ముత్యాల విశ్వ,విఘ్నేశ్వర్ఎంపికైనట్లు పాఠశాల కోచ్ ఎం.కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మహేందర్, వైస్ ప్రిన్సిపల్ ప్రేమానందం, అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు అరటిపండ్ల పంపిణీ

**ప్రజాపక్షం/రామగిరి :** సెంటినరీకాలనీలో భారతరత్న, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని మాజీ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు,మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు అరటిపండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సాధారణ కుటుంబంలో జన్మించి, తన అసాధారణ ప్రతిభతో భారతదేశం గర్వించే స్థాయికి ఎదిగిన మహనీయుడని కొనియాడారు. భారత అంతరిక్ష పరిశోధన, క్షిపణి సాంకేతిక రంగాల అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. గౌరవించాలని నాయకుల జయంతులఈ కార్యక్రమంలో వెంకటేష్, రాజయ్య, రాణి, నాగరాజు లక్ష్మీ , మల్లేశ్వరి, రాజయ్య, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలకు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని కొదురుపాక గ్రామంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.గ్రామంలో మహిళలు ఆనందోత్సాహాలతో బతుకమ్మ సంబరాలు జరుపుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామ సర్పంచ్ ఉత్తమ కుమారి,ఉప సర్పంచ్ తిరుపతి రావు గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడే ప్రాంగణాన్ని పరిశుభ్రపరచడంతో పాటు విద్యుత్ దీపాలంకరణ,తాగునీరు,పారిశుద్ధ్య ఏర్పాట్లు తదితర సౌకర్యాలను కల్పించారు. గ్రామ మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకల్లో పాల్గొనే విధంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరూ సాంప్రదాయబద్ధంగా, ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఉత్తమ కుమారి, తిరుపతిరావు,పాలకవర్గం కోరారు.

# మజ్దూర్ యూనియన్ బతుకమ్మ వేడుకలు

### రైల్వే కార్మిక కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం



ప్రజాపక్షం/రామగుండం : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని రామగుండం రైల్వే కాలనీలో రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ పి.రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, రైల్వే కార్మికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కాలనీకి చెందిన మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి,సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు, ఆటపాటలతో వేడుకలను ఉత్సాహంగా జరిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 100 మందికి పైగా మహిళలకు యూనియన్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. గతంలో విధి నిర్వహణలో ఉండగా దురదృష్ట వశాత్తు ప్రాణాలు కోల్పోయిన రైల్వే గ్యాంగ్‌మెన్ కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.2 లక్షల ఆర్థిక సహాయ చెక్కును రవీందర్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. రైల్వే కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల శ్రేయస్సు కోసం రైల్వే మజ్దూర్ యూనియన్ నిరంతరం శ్రమిస్తోందని, విధి నిర్వహణలో మరణించిన కార్మికుని కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి మానవత్వాన్ని చాటుకుందని నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు,రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు,కార్మికులు, మహిళలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లీడర్ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా దుర్గామాత బోనాలు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో గురువారం లీడర్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత సన్నిధిలో శివసత్తుల పూనకాల నడుమ బోనాల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.భక్తులు మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.శివసత్తుల నృత్యాలు,భక్తుల కోలాటాల నడుమ గ్రామంలో కోలాహలం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నవరాత్రుల సమయంలో దుర్గామాత ఉత్సవాలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.అమ్మవారి కృపతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని,గ్రామం అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.భక్తి భావంతో నిర్వహించిన ఈ బోనాల వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపగా,దుర్గామాత ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లీడర్ యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రబీ సాగు ప్రణాళికపై అవగాహన సదస్సు



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పాలకుర్తి మండలం పుట్నూర్ రైతు వేదికలో గురువారం రోజున రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాబోవు యాసంగి సీజన్ కు అవసరమైన విత్తనాలను రైతులు ముందస్తుగా తమ వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం సూపర్ ఎల్ నినో ముప్పు కొనసాగుతున్నందున రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు.వాతావరణ మార్పుల వల్ల పంటలపై ఎల్ నినో చూపే ప్రభావం మరియు దానిని తట్టుకునేందుకు రైతులు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి వివరించారు.నీటి వృథాను అరికట్టి, తక్కువ నీటితో అధిక లాభాలనిచ్చే పప్పుధాన్యాలు,నూనెగింజలు వంటి ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రమోషన్ క్యాంపెయిన్ మరియు రైతు రిజిస్ట్రీ క్యాంపెయిన్ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు తప్పనిసరిగా రైతు ఐడీని నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి పిఏసిఎస్ సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ ,వ్యవసాయ విస్తరణ అధికారి కె.శ్రీకాంత్, పుట్నూరు సర్పంచ్ తోట ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## కో-ఆప్షన్ సభ్యులకు పద్మశాలి సంఘం సన్మానం



ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి పురపాలక సంఘం కోఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మహేశాని సంధ్య, దూస అనసూర్యలను పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. యువజన సంఘం అధ్యక్షుడు అనుమల్ల సత్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు మాట్లాడారు. పద్మశాలి సమాజానికి రెండు కోఆప్షన్ పదవులు దక్కడం గర్వకారణమని అన్నారు. ఎన్నికైన సభ్యులు ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు అనుమండ్ల మహేశ్, కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దండె రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒల్లాల కృష్ణహరి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బూర్ల రాజేశం, కార్మిక సంఘం అధ్యక్షులు ఎలిగేటి కృష్ణహరి, వర్తక సంఘం అధ్యక్షులు సిరిపురం ప్రేమ్ కుమార్, మాజీ కుల సంఘం అధ్యక్షులు కొక్కుల ఇస్తారి, సామల రాజు, సీనియర్ నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య పాల్గొన్నారు.

## విద్యుత్ కనెక్షన్ ఇవ్వండి.. లేదా డబ్బులు వాపస్ ఇవ్వండి

ప్రజాపక్షం/గోదావరిఖని: గోదావరిఖని సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు విద్యుత్ మీటర్ కనెక్షన్లు ఇవ్వాలని, లేదంటే దరఖాస్తు సమయంలో చెల్లించిన డబ్బులు వాపస్ ఇవ్వాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. మీసేవలో దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా కనెక్షన్లు ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇంటి పట్టాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుందని,విద్యుత్ కనెక్షన్ల విషయంలో ఆంక్షల పేరుతో పేదలను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.కనెక్షన్లు ఇవ్వకుండా, చెల్లించిన డబ్బులు వాపస్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న సంబంధిత అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కాయకల్ప అవార్డులో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ బహుమతి



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, రోగుల భద్రత, ఆసుపత్రి నిర్వహణ ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో నిర్వహిస్తున్న కాయకల్ప కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మొదటి బహుమతి లభించిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ కే శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రకటించిన కాయకల్ప అవార్డుల జాబితాలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి 90 స్కోర్ సాధించి, "బెస్ట్ షేరింగ్" విభాగంలో మరియు 91 స్కోర్ సాధించి, ఎకో ఫ్రెండ్లీ విభాగాలలో ఈ అవార్డుకు ఎంపికైందని, ఆసుపత్రిలో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఇన్‌ఫెక్షన్ నియంత్రణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చేపడుతున్న చర్యలకు గుర్తింపు లభించిందని,ఈ అవార్డు ఆసుపత్రి వైద్యులు,నర్సింగ్ సిబ్బంది,పారామెడికల్ సిబ్బంది,పారిశుద్ధ్య సిబ్బంది మరియు ఇతర ఉద్యోగుల సమిష్టి కృషికి గుర్తింపుగా,ఈ పురస్కారం ఆసుపత్రిలో సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు ప్రోత్సాహాన్ని అందించనుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ని, ఆసుపత్రి వైద్యులు మరియు ఇతర సిబ్బందిని అభినందించడం జరిగిందని తెలిపారు.

## ఒకేషనల్ గదులను జిల్లా విద్యాశాఖకు అప్పగించాలి



ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన విజయ్ సాగర్‌ను టిపి టిఎఫ్ జిల్లా శాఖ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కేజీబివి పాఠశాలలో పని చేస్తున్న సిబ్బంది రాత్రిపూట విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు ఉన్నాయని వారిని మరుసటి రోజు ఉదయమే విధుల నుంచి రిలీవ్ చేసేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని రకాల విద్యా సంబంధిత శిక్షణ కార్యక్రమాలకు సమావేశాలకు స్థానిక గీతానగర్ ఉన్నత పాఠశాలను ఉపయోగించుకోవడం వల్ల పాఠశాల విద్యార్థులకు వారి బోధనలో ఆటంకం కలుగుతుందని తెలిపారు. పాఠశాలలో ఉన్న ఒకేషనల్ సంబంధించిన గదులను గతంలో పోలీస్ శాఖకు ఇచ్చారని దానిని తిరిగి విద్యాశాఖకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపి టిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి దుమాల రమానాథ్ రెడ్డి, విక్కుర్తి అంజయ్య, జిల్లా బాధ్యులు మందాడి శ్రీనివాస్ రెడ్డి, మైలారం తిరుపతి, బండి ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## లక్కారం మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా బర్ల శ్రీనివాస్

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం నూతన అధ్యక్షుడిగా బర్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గుమ్మడి రాజయ్య,కోశాధికారిగా పసునూటి శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు.అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా సిరాంగి రమేష్,సహాయ కోశాధికారిగా దేవరకొండ మల్లయ్య,సహాయ కార్యదర్శిగా బర్ల రోహిత్ ఎన్నికయ్యారు.సంఘం కార్యవర్గ సభ్యులుగా బర్ల శంకరక్క,ఒద్ది భూదేవి నియమితులయ్యారు.గ్రామ మున్నూరు కాపు సంఘం బలోపేతానికి, కుల బాంధవుల సంక్షేమానికి నూతన కార్యవర్గం శక్తివంచన లేకుండా కృషి చేయాలని సభ్యులు ఆకాంక్షించారు.బర్ల శ్రీనివాస్ నాయకత్వంలోని నూతన కమిటీ ఎన్నిక పట్ల మున్నూరు కాపు సంఘం సభ్యులు,లక్కారం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధిలో పోటీ పడలేక అబద్ధపు ప్రచారాలు

ప్రజాపక్షం/మల్లాపూర్ : గత 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఓబులాపూర్ తండ గ్రామపంచాయతీలుగా ఏర్పడి ఆనాటి ఎమ్మెల్యే నుండి ఈనాటి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కృషితో అభివృద్ధిలో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే చేసే అభివృద్ధిపై పోటీ పడలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని బి.ఆర్.ఎస్ నాయకులు లకావత్ జవహర్లాల్ అన్నారు. ఈ మేరకు గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కృషితో ఎస్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 20 లక్షల రూపాయల నిధులు గ్రామపంచాయతీ భవనానికి మంజూరు చేయగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం తామే నిధులను మంజూరు చేయించామని అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోవాలన్నారు.గతంలో ఆనాటి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కృషితో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ, అప్పటి పాలకులు నిర్లక్ష్యంతో భవనం నిర్మించలేకపోయారని, ఎమ్మెల్యే సంజయ్ నేతృత్వంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టి నిర్మించి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కొందరు నాయకులు పాలకులనే విషయం మర్చిపోయి ఇతర గ్రామాలలో తలదూర్చున్నారని అలాంటి వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, అపావత్ సహదేవ్ లకావత్ సురేష్,సవాయి రమేష్,అమర్ సింగ్,అర్జున్ రాజేందర్,తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ స్వాధీనం



**ప్రజాపక్షం/జన్నారం :** అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను అటవీశాఖ అధికారులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. గుడివాగు నుంచి దేవునిగూడ మీదుగా తరలిస్తున్న క్రమంలో టిజి పల్లి వద్ద తనిఖీలు చేపట్టి ఈ వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ ట్రాక్టర్ మొర్రిగూడ గ్రామానికి చెందిన సుధాకర్‌దిగా గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. అటవీ ప్రాంతాలు, వాగుల నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అటవీ క్షేత్రాధికారి (ఎఫ్‌ఆర్‌ఒ) ఎస్‌కె. బాబా ఖాదర్ వాలి హెచ్చరించారు. సహజ వనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తనిఖీల్లో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి మండపాల్లో పూర్ణచందర్‌రావు పూజలు



**ప్రజాపక్షం/జన్నారం :** దుర్గాభవాని అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పిసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూర్ణచందర్‌రావు ఆకాంక్షించారు. జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాభవాని అమ్మవారి మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో సిరిసంపదలు వెల్లివిరియాలని, గ్రామాల్లో శాంతిసౌభాగ్యాలు, ప్రజల మధ్య ఐక్యత నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలంతా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిఆర్ ఫౌండేషన్ సభ్యుడు ముదుగు ప్రవీణ్, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గా మల్లేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 44వ డివిజన్‌లో గురువారం ఘనంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంను నిర్వహించారు. కళ్యాణోత్సవం కు ముఖ్యఅతిథిగా మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ ధర్ని మధుకర్ పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యే క పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పోరేటర్ తూముల నరేష్, ఐ ఎన్‌టియుసి అధ్యక్షుడు పూదరి తిరుపతి, కార్పోరేటర్లు చిలువేరు జ్యోతి శ్రీనివాస్, షేరు శ్రీలక్ష్మి పవన్, చిందం సత్యవతి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ, దసరా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి



**ప్రజాపక్షం/మందమర్రి :** సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధికారులను ఆదేశించారు. సింగరేణి హైస్కూల్ మైదానంలో గురువారం ఆయన అధికారులతో కలిసి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. సద్దుల బతుకమ్మకు మహిళలు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున మైదానాన్ని చదును చేసి మెరుగైన విద్యుద్దీపాలు, తాగునీరు, ధ్వని వ్యవస్థ, బతుకమ్మ కొలను పనులను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వేలాదిగా తరలివచ్చే భక్తుల దృష్ట్యా భద్రతకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ పటిష్టమైన బారికేడ్లు, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. రంగురంగుల బాణసంచా ప్రదర్శనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించేలా విభాగాలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. సింగరేణి ఉద్యోగులు, కుటుంబాలు, పరిసర గ్రామాల ప్రజలు వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ తనిఖీల్లో జిఎంకు ఓఎస్ జి.ఎల్. ప్రసాద్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ బాలాజీ భాగవతిజా, డిజిఎం పర్సనల్ సిహెచ్. అశోక్, ఎజిఎం ఆర్ వి.ఎస్‌ఆర్‌కె. ప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ మురళి, డిజిఎం సి విల్ మదీనా భాష, వర్క్‌షాప్ డివైసి నరేష్, సెక్యూరిటీ ఆ ఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, నాయకులు సివి రమణ, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## అందుబాటులోకి హెచ్‌పీ నవ్యా సిలిండర్



ప్రారంభించిన ఎస్‌ఐ వెంకటేష్

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** వినియోగదారుల సౌలభ్యం కోసం సరికొత్త సాంకేతికతతో రూపొందించిన హెచ్‌పీ నవ్యా గ్యాస్ సిలిండర్‌ను సిర్పూర్ (టి)లో గురువారం అందుబాటులోకి తీసుకొచ్చారు. స్థానిక హెచ్‌పీ గ్యాస్ స్టోర్‌లో డీలర్ కుర్షిద్ హుసేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎస్‌ఐ వెంకటేష్, ఉప సర్పంచ్ ప్రశాంత్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన సిలిండర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీలర్ కుర్షిద్ హుసేన్ మాట్లాడుతూ సంప్రదాయ సిలిండర్లతో పోలిస్తే ఇది తక్కువ బరువుతో ఉండి, సులభంగా తరలించడానికి వీలుగా ఉంటుందన్నారు. కాంపోజిట్ బాడీ సాంకేతికతతో తయారు చేయడం వల్ల తుప్పు పట్టే సమస్య ఉండదని, గ్యాస్ ఎంత మిగిలి ఉందో బయటి నుంచే సులభంగా తెలుసుకోవచ్చని వివరించారు. వినియోగదారులు ఈ నూతన సిలిండర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, ప్రముఖులు, గ్యాస్ వినియోగదారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సర్వసభ్య సమావేశం బహిష్కరణ



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో నిర్వహించిన సర్వసభ్య సమావేశాన్ని వైస్ చైర్‌పర్సన్ కొత్తపల్లి అనితతో పాటు బిఆర్‌ఎస్ కౌన్సిలర్లు గురువారం బహిష్కరించారు. గత పది నెలల కాలంలో పట్టణంలో ఎన్నో ప్రజా సమస్యలు పేరుకుపోయినా పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని వారు నిరసన వ్యక్తం చేశారు. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలను పక్కనపెట్టి, ఏకపక్షంగా ఎజెండాను రూపొందిస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్యం, ప్రజా సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ కార్మికులకు నెలవారీ వేతనాలు సకాలంలో చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా పాలన సాగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాబురావు, వనముల రాము, వలి, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## యూటర్న్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు



చిరు వ్యాపారాలు, వాహనాల పార్కింగ్‌తో సమస్యలు

**ప్రజాపక్షం/రెబ్బెన :** రెబ్బెన పరిధిలోని అండర్‌గ్రౌండ్ యూటర్న్ మార్గం వాహనాల పార్కింగ్‌తో పాటు చిరు వ్యాపారుల కూరగాయల విక్రయాలకు వేదికగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మలుపు తిరిగే ప్రాంతంలోనే ద్విచక్ర వాహనాలను నిలపడం, సమీపంలో కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతో నిత్యం తీవ్ర రద్దీ నెలకొంటోంది. వాహనాలు మలుపు తిరిగే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిరు వ్యాపారుల ఉపాధికి విఘాతం కలగకుండా, ప్రయాణికుల రాకపోకలకు ఆటంకం లేకుండా అధికారులు ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నారు. సంబంధిత ప్రాంతంలో క్రమబద్ధమైన పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 17న మందమర్రిలో ఆయుర్వేద వైద్య శిబిరం

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి పట్టణంలోని సిఇఆర్ క్లబ్‌లో ఈ నెల 17న శనివారం ప్రత్యేక ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్‌లోని మాతా రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ శిబిరం కొనసాగనుంది. ప్రజలకు ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించడంతో పాటు సంప్రదాయ పద్ధతుల ద్వారా ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సూచనలు అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గతంలో సేవలు పొందిన వారితో పాటు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాత రోగులు తమ గత వైద్య వివరాలతో రావాలని, మందమర్రి పరిసర ప్రాంతాల ప్రజలు నిర్ణీత సమయంలో హాజరై వైద్య సలహాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.

## త్రిశక్తి కనకదుర్గమ్మ బోనాలు

**ప్రజాపక్షం/మందమర్రి :** ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి అన్నారు. మందమర్రి పట్టణంలోని ఎమ్మెల్యే కాలనీ సమీపంలో త్రిశక్తి కనకదుర్గమ్మ తల్లి బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు బొంతు రమేష్, శారద దంపతులు, భవానీ స్వాములు, కమిటీ సభ్యుల సేవలను అభినందించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భవానీ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డే, బతుకమ్మ సంబరాలు

**ప్రజాపక్షం/మందమర్రి :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యత, ఆత్మీయతలను పెంపొందిస్తుందని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. మందమర్రి సింగరేణి ఏరియాలోని సిఇఆర్ క్లబ్ ప్రాంగణంలో ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎం రాధాకృష్ణ, సింగరేణి సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో ఉండే ఉద్యోగులు ఒత్తిడిని అధిగమించి కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయన్నారు. అనంతరం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులు పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. మహిళలు, దంపతులకు నిర్వహించిన ఆటల పోటీలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు ఆడిపాడారు. ఉత్తమ బతుకమ్మలను రూపొందించిన వారికి, వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఒ టు జిఎం జిఎల్. ప్రసాద్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, సిఎంఒఎ సెక్రటరీ నరేష్, సీనియర్ పిఒ సురేందర్, ఏరియా అధికారులు, ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పద్ధతులతోనే వరిలో అధిక దిగుబడులు

**ప్రజాపక్షం/మందమర్రి :** రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా వరి పంటలో అధిక దిగుబడులు సాధించడంతో పాటు పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రసాద్ తెలిపారు. మందమర్రి మండలంలోని పులిమడుగు గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంటలో చీడపీడలు, తెగుళ్ల నివారణ చర్యలు, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. పంట ఎదుగుదల దశలను నిరంతరం పరిశీలిస్తూ తెగుళ్లను ప్రాథమిక దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. పంటలో సమస్యలు ఎదురైనప్పుడు అధికారుల సలహాలు తీసుకోవాలని కోరారు. నీటి యాజమాన్యం, సమతుల్య ఎరువుల వినియోగం, అవసరానికి మించి పురుగుమందులు వాడకుండా సమగ్ర సస్యరక్షణ చేపట్టడం ద్వారా నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని వివరించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను క్షేత్రస్థాయిలో రైతులకు చేరువ చేసి ఉత్పాదకతను పెంచడమే క్షేత్ర పాఠశాలల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఎఇఒలు, రైతులు పాల్గొన్నారు.



## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆదేశాల మేరకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కును కౌరఠ(బి) కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కౌరఠ(బి) నివాసి అయినటువంటి మల్లెపూల సునీల్‌కు మంజూరైన రూ.24000 విలువైన చెక్కును వారి ఇంటికి వెళ్లి అందించారు.ఈ కార్యక్రమంలో పిఎసి కమిటీ మెంబర్ ఇట్టేడి రాజు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సున్నపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఇట్టేడి రవిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ చిలకాడి రవి,యాల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం ధర్మోర గ్రామంలోని దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, గ్రామస్తులు మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.5వ రోజు లలితా త్రిపుర సుందరి దేవికీ ప్రత్యేక అలంకరణ చేసి గ్రామస్తులు, మహిళలు మంగళ హారతులతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పాడి పంటలు బాగా పండాలని వ్యాపారాలు అభివృద్ధి చెందాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గాదేవిని ప్రార్థించారు.

## ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పర్యటన



**ప్రజాపక్షం/బోథ్ :** శిక్షణలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి యొక్క విధులు, బాధ్యతలు మండలంలో చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు, విబి–జి రామ్‌జీ పథకం అమలు తీరు గురించి స్థానిక ఎంపిడిఒ రమేష్ వద్ద 3 వారాలపాటు శిక్షణ పొందడం జరుగుతుంది. మొదటిరోజు ఎంపిడిఒ కార్యాలయాన్ని సందర్శించి, ఎంపిడిఒ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కార్యాలయ సిబ్బంది, విబి–జి రామ్‌జీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల విధులు , బాధ్యతల గురించి తెలుసుకున్నారు.అనంతరం బోథ్ గ్రామ పంచాయతీని సందర్శించి పాలకవర్గ సభ్యులు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనుటకు నీటి సమస్యలు భాగంగా తీసుకున్న చర్యలను అభినందిస్తూ,గ్రామ ప్రజలు నీటి వృధాను అరికట్టి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.అనంతరం కార్యాలయ సిబ్బంది, సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్,వార్డు సభ్యులు ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు.

## ఎ పి జె అబ్దుల్ కలాం జీవితం ఆదర్శనీయం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్ గామ్ చౌరస్తా లో డా. ఎ పి జె అబ్దుల్ కలాం ఎడ్యుకేషనల్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో భారత మాజీ రాష్ట్రపతి డా. ఎ పి జె అబ్దుల్ కలామ్ 95 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ ఎ పి జె అబ్దుల్ కలాం భారత దేశానికి నిస్వార్థ సేవ చేశారని, క్షిపణి వ్యవస్థ ను అభివృద్ధి చేశారని కొనియాడారు. విద్యార్థుల పట్ల వారు చూపిన ఆసక్తి తో దేశంలో అక్టోబర్ 15 ని అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపుకుంటున్నారు. ఎపిజె అబ్దుల్ కలాం నిస్వార్థ సేవలను గుర్తిస్తూ భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నతో సత్కరించింది.అలాగే ఈయన జయంతి, వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని, నిర్మల్ మున్సిపాలిటీ ద్వారా ఈద్ గామ్ చౌరస్తా వద్ద ఎ పి జె అబ్దుల్ కలాం కాంస్య విగ్రహంతో పాటు వారు కనిపెట్టిన మిస్సైల్ నమూనాను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వేడుకల్లో సంయుక్త కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ జావీద్, షేఖ్ ఖలీల్, అబ్దుల్ వాజీద్, మిర్జా షోయెబ్, కరీమ్, మొహమ్మద్ మిన్హాజ్, శేఖర్, మహేందర్, మొహమ్మద్ షాదాబ్,వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఇమ్రాన్ ఖాన్,మొహమ్మద్ ఇంతియాజ్, రిజ్వాన్ ఖాన్, యువత పాల్గొన్నారు.

## సాంగ్వి గంగా పోచమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు



**ప్రజాపక్షం /దిలావర్‌పూర్ :** మండలంలోని అడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారి గంగనీళ్ల జాతర ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అధికారులు,ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించారు.భక్తుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టనుంది. ఈ నేపథ్యంలో గురువారం నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్,సీఐ కృష్ణ జాతర ప్రాంతాన్ని పరిశీలించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. పోలీసు సిబ్బంది, గంగనీళ్ల జాతర కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీలతో చర్చించి పలు సూచనలు చేశారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్మల్ డిఎస్‌పి శ్రీనివాస్, సిఐ కృష్ణ కు సర్పంచ్ ఉప సర్పంచ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మవ్వ, ఉప సర్పంచ్ సందీప్ గౌడ్, ఎస్సై రవీందర్,గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు,విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాల్వ గ్రామంలో మహిళా కిసాన్ దివస్ కార్యక్రమం




**ప్రజాపక్షం /దిలావర్‌పూర్ :** మండలంలోని కాల్వ గ్రామంలో మహిళా కిసాన్ దివస్–2026 కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన 'అభివృద్ధి చెందిన వ్యవసాయ నిర్మాణంలో మహిళా రైతుల పాత్ర' అనే ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు,నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ నిపుణుడు మన్మోహన్ రెడ్డి జీవామృతం,ఘనజీవామృతం తయారీ విధానాలను ప్రత్యక్షంగా ప్రదర్శించి,వాటి ప్రయోజనాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడం, సాగు ఖర్చులను తగ్గించుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ప్రగతిశీల మహిళా రైతులు తమ అనుభవాలను, విజయాలను, ఉత్తమ సాగు పద్ధతులను ఇతర రైతులతో పంచుకున్నారు. మహిళా రైతుల నైపుణ్యాలను పెంపొందించి,వ్యవసాయ అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడమే కార్యక్రమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి జైపాల్,సర్పంచ్ బ్యాగరి రోజా,ఉపసర్పంచ్ కద్దాల కృష్ణ,మహిళా రైతులు సౌజన్య,గోదావరి, రైతులు నర్సారెడ్డి, సాయన్న,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## మేకల కాపరికి పరామర్శ



**ప్రజాపక్షం/పెంబి:** కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో అటవీ శాఖ అధికారుల దాడులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. పెంబి మండలంలోని తాటి గూడ గ్రామానికి చెందిన ఆదివాసి ఆత్రం శేషరావు మూడు రోజులుగా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతనిని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ నందిరామయ్య పరామర్శించడం జరిగింది. ఆదివాసి హక్కులకు ఆటంకం కలిగిస్తూ జీవించే హక్కు ని కాలరాస్తున్న అటవీ శాఖ అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.40,50 సంవత్సరాల క్రితం అటవీ శాఖ వాళ్లు అనుసరించిన పద్ధతులను నేడు అవలంబించడం బాధాకరం. మేకల కాపరిని కొట్టిన పెంబి డిప్యూటీ రేంజర్ రాథోడ్ ప్రతాప్ నాయక్ ని వెంటనే సస్పెండ్ చేయాలని చికిత్స పొందుతున్న ఆత్రం శేషరావుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.వెంటనే డిప్యూటీ రేంజర్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.వామా పక్షాలు ప్రజా సంఘాలతో అటవి శాఖ అధికారుల నియంత ధోరణికి వ్యతిరేకంగా ఆందోళన చేయనున్నామని నందిరామయ్య హెచ్చరించారు .

## కాల్వ తండాలో ఇంకుడు గుంతల ఏర్పాటుపై అవగాహన



**ప్రజాపక్షం/దిలావర్ పూర్ :** మండలంలోని కాల్వ తండా గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించడం, భూగర్భ జలాలను పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండలా పరిషత్ అధికారి గోవర్ధన్ అన్నారు.గురువారం రోజున కాల్వ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఆయన విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రజలతో సమావేశమై ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను వివరించారు.ప్రతి ఇంట్లోనూ ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని, దీనివల్ల వాడిన నీరు నిల్వ ఉండకుండా మట్టిలోకి ఇంకి భూగర్భ జలాలు పెరుగుతాయని మరియు దోమలు, వ్యాధుల భయం తగ్గుతుందని తండావాసులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం తండాలో ఇంకుడు గుంతల నిర్మాణానికి అనువైన స్థలాలను స్వయంగా పరిశీలించి గుర్తులను కేటాయించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత కోసం తండావాసులకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక తండా వాసులు పాల్గొన్నారు.

## వాలీబాల్ ఛాంపియన్స్ ట్రోఫీ

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండలంలోని ఉప్లూర్ గ్రామంలో 17, 18 లలో నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాల స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ ఛాంపియన్స్ ట్రోఫీ పోటీలను జడ్పీహెచ్‌ఎస్ మైదానంలో సరసం గగారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు గ్రామ వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించటంతో పాటు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.11,111, ద్వితీయ రూ.6,666, తృతీయ 3,333 రూపాయలు అందజేయనున్నామన్నారు. నిర్వాహక కమిటీ సభ్యులు విజయ్, వంశీ, మారుతి, మధు, ప్రవీన్, అక్షయ్, అనిల్, అజయ్, సల్మాన్ పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గురువారం బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పలువురిని పరామర్శించారు. మోర్తాడ్‌కు చెందిన పేద దళిత కుటుంబానికి చెందిన మోత్కు జీవన్ అనే యువకుడు ఇటీవల గల్ఫ్ నుండి అనారోగ్యంతో బాధపడుతూ వచ్చి మరణించిన సంగతి తెలుసుకుని వారి భార్యాపిల్లలను కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఇటీవల మరణించిన కుదురపాక రాజు తల్లి మృతిచెందటంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆర్‌ఎంపి డాక్టర్ అశోక్‌ను, బిఆర్‌ఎస్ నాయకులు నాకిడి శ్రీకాంత్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారిని యోగాక్షేమాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలియా, సర్పంచ్ ఆనంద్, మాజీ వైస్ ఎంపీపీ పవన్, ఉపసర్పంచ్ సామ శ్రీనివాస్, సత్యనారాయణ, ఇంతియాజ్, యూసుఫ్, గంగారెడ్డి, అశోక్, చిన్నరాజేశ్వర్, మహిపాల్, రాజేందర్ ఉన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



**ప్రజాపక్షం/భైంసా :** భైంసా పట్టణ పరిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి పట్టణంలోని పలు దుర్గా మాత మండపాలను సందర్శించి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక హారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి,ప్రజలంతా ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాలోడ్ శ్రీనివాస్,నిమ్మల ప్రవీణ్,వడ్నపు శ్రీనివాస్, సుభాష్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# కుష్ఠ వ్యాధి నిర్మూలన ముందస్తు చర్యలకు ప్రణాళికలు

**22 నుండి నవంబర్ 4 వరకు ఇంటింటి సర్వే**

**జాతీయ కుష్ఠ వ్యాధి రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ విజయనిర్మల**



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల జిల్లాలో కుష్ఠ వ్యాధి నిర్మూలనకు ఈ వ్యాధిపై గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి ముందస్తు చర్యలకు ప్రణాళిక చేయడం జరుగుతుందని జాతీయ కుష్ఠ వ్యాధి తెలంగాణ రాష్ట్ర పరిశీలకులు, మంచిర్యాల జిల్లా మానటరింగ్ అధికారి డాక్టర్ విజయనిర్మల పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీ నుండి నవంబర్ 4వ తేదీ వరకు జరుగనున్న జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన సర్వే కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని తాండూర్, మందమర్రి, తాళ్ళ గురిజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి ముందస్తుగా తీసుకుంటున్న చర్యలపై చేయాల్సిన కార్యక్రమాలపై వైద్యులు, వైద్య సిబ్బందితో సమీక్షించారు. అనంతరం మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్‌తో కలిసి ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను విడుదల చేశారు. జిల్లాలో ముందస్తు చర్యలపై రాష్ట్ర మానటరింగ్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 59 కుష్ఠ వ్యాధి కేసులను గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. కుష్ఠ వ్యాధి ఒక సామాన్యమైన వ్యాధి అని, కుష్ఠువ్యాధి మైకు బాక్టీరియా అనే సూక్ష్మ క్రిమి ద్వారా సంక్రమిస్తుందని ఇది వంశపారంపర్యం కాదని అన్నారు. కుష్ఠువ్యాధి ఎవరికైనా రావచ్చని, చర్మంపై ఎర్రని, గోధుమరంగు , పాలిపోయిన స్పర్శ లేని మచ్చలు ఉంటే కుష్ఠ వ్యాధి గుర్తులుగా భావించి మీ ఇంటికి వచ్చే ఆరోగ్య సిబ్బందికి చూయించాలని, అదే విధంగా బహుళ ఔషద చికిత్స ద్వారా మనసు దూరం చేయవచ్చని తెలిపారు. ప్రజలందరు ఆశా ఆరోగ్య కార్యకర్తలకు చూయించుకుని ఆశా ఆరోగ్య కార్యకర్తలను ఆరు వేల 50టీంల ద్వారా ఈ నెల 22 నుండి సర్వే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, సిహెచ్ఓలు పుట్ట సత్తయ్య, నాందేవ్ శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు ఝాన్సీ, లక్ష్మి, వైద్య సిబ్బంది, జిల్లా మాస్‌మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

# జనగణనలో యూనిట్ కోడ్ పెట్టాలని నిరసన




**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** కేంద్ర ప్రభుత్వం జనగణనలో ఓబిసి కాలం చేర్చి కులానికి ఒక యూనిట్ కోడ్ పెట్టాలని డిమాండ్ చేస్తు గురువారం జాతీయ బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మంచిర్యాలలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో జాతీయ బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, బిసి కుల గణనను చేపట్టాలని దేశంలో అనేక సంవత్సరాలుగా ఉద్యమాలు నడుస్తున్న నేపధ్యంలో ఇందుకు తలొగ్గిన పది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించినా ప్రధాని మోదీ పార్లమెంటులో కులగణనను చేపడుతామని చెప్పి మాట తప్పడం బాధాకరమని అన్నారు. కులగణన చేపడితే చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందని విద్యా, ఉద్యోగ స్థానిక సంస్థల రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందని కేంద్రం భావిస్తున్నారని అందుకే బిసిలకు ఇవ్వాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వకుండా దాటవేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం జనగణనలో ఓబిసి కాలం చేర్చి కులానికి ఒక యూనిక్ కోడ్ పెట్టాలని డిమాండ్ చేస్తున్నామని లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వాన్ని బిసి సమాజం ముందు ఎండగట్టి దోషిగా నిలబెడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, తెలంగాణ బిసి కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కంచర్ల సదానందం, అశోక్ వేముల, పెద్దల చంద్రకాంత్, దేవస్థాన నాగరాజ్, ఎండి లతీఫ్, తంగళ్ళపల్లి బాపు, వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజలో పాల్గొన్న జిఎంలు

**ప్రజాపక్షం/రామగిరి ః** సింగరేణి అడ్రియాల లాంగ్ వాల్ గని నందు దుర్గామాత శరన్నవ రాత్రి మహోత్సవాల సందర్భంగా గురువారం చండీ హోమం,మహా ప్రసాద వితరణ,బోనాల కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు, వెంకట లక్ష్మి దంపతులు పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో గుర్తింపు ,ప్రాతినిధ్య సంఘాల నాయకులు కొరిమి రాజ్ కుమార్,యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్ఒ 2 జిఎం రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జనార్ధన్, మేనేజర్ పెంచలయ్య తో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, పిట్ కార్యదర్శులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ సర్జరీ ద్వారా యశోదలో విజయవంతంగా చికిత్సలు




**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మారుతున్న ఆధునిక వైద్య రంగంలో హైదరాబాద్‌లోని మలక్‌పేట యశోదా ఆసుపత్రిలో రోబోటిక్ సర్జరీ ద్వారా అరుదైన యూరెటర్లో ఏర్పడిన సంకుచిత మార్గానికి రోబోటిక్ సర్జరీతో చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు యశోద మలక్‌పేట ఆసుపత్రి కన్సల్టెంట్ యూరాలజిస్ట, ఆండ్రాలజిస్ట్, యూరో అంకాలజిస్ట్, రోబోటిక్ రీనర్ ట్రాన్స్పంట్ సర్జర్ వైద్యులు యశస్వీరెడ్డి తెలిపారు. గురువారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంచిర్యాలకు చెందిన 25 ఏళ్ళ యువతికి మూత్రం తగ్గిపోవడానికి కారణమైన డిస్టల్ యూరెటరిక్ స్ట్రిక్చర్ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి ఆమె పూర్తి స్థాయిలో కోలుకోవడానికి కృషి చేసినట్లు వివరించారు. మంచిర్యాలకు చెందిన యువతికి కుడివైపు నడుమునొప్పి, మూత్రం తగ్గిపోవడం, కింది పొత్తికడుపులో నొప్పి, మూత్ర సంబంధిత సమస్యలు రావడంతో యశోద మలక్‌పేట ఆసుపత్రిని సంప్రదించగా తాము నిర్వహించిన పరీక్షలలో కుడి డిస్టల్ యూరెటరిక్ స్ట్రిక్చర్ ఉన్నట్లు గుర్తించి రోబోటిక్ సర్జరీ ద్వారా ఆమెకు విజయవంతంగా చికిత్సను అందించామని ప్రస్తుతం సంపూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సమావేశంలో మలక్‌పేట యశోద ఆసుపత్రి సిబ్బంది వినక్‌కుమార్, ఎ.వాసుకిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

# వృద్ధులకు చీరలు పంపిణీ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ః** నిర్మల్ పట్టణంలోని మస్తాన్ దుప్ప ప్రాంతంలోని వృద్ధాశ్రమంలో దసరా పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ జయశ్రీ వృద్ధులకు చీరలు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పండుగ వేళ అవ్వాతాతల మధ్యకు వెళ్లి వారితో ఆప్యాయంగా మాట్లాడి, తనకు తోచిన సహాయం అందించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆమె భావోద్వేగంగా తెలిపారు. కుటుంబాలకు దూరంగా ఉంటున్న వృద్ధుల ముఖాల్లో చిరునవ్వులు చూడటం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు.పండుగ అంటే కొత్త బట్టలే కాదు.. ఆప్యాయతను పంచుకోవడం, ఆత్మీయతను అందించడమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.ఈ కార్యక్రమంలో ఒబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ సంతోష్, నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేలో ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు

**ఎస్‌పి డా. జి. జానకి షర్మిల**




**ప్రజాపక్షం/భైంసా ః** భైంసా పట్టణంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విని, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరమైన చర్యలు చేపట్టి సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు.కుటుంబ వివాదాలకు సంబంధించి షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, సమస్యలనుసామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. భైంసాలోనే కౌన్సిలింగ్ సదుపాయం కల్పించడం పట్ల బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే గత గ్రీవెన్స్ డేల్లో అందిన పెండింగ్ ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఎస్పీ సమీక్షించారు. పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు గ్రీవెన్స్ డే కార్యక్రమం ఉపయోగకరమైన వేదికగా నిలుస్తోందని ఎస్పీ తెలిపారు.

# ఐదో రోజు లలితా త్రిపురసుందరి అలంకరణ



**ప్రజాపక్షం/సుల్తా-నాబాద్ :** దుర్గా నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా సుల్తానాబాద్‌లోని పూసాల భక్త మార్కండేయ దేవాలయంలో ఐ దో రోజు అమ్మవారిని లలితా త్రిపురసుందరి అవతారంలో అత్యంత వైభవంగా అలంకరిం చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్య పూజా కార్యక్రమాలతో పాటు నవగ్రహ పూజ, బ్రహ్మ కలశాలకు పూజ,నవదుర్గా కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నిత్యాభిషేకం నిర్వహించి భక్తులు ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.అలాగే నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. పూసాల గ్రామ ప్రజలు, సుల్తానాబాద్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వలస భాస్కర్, నల్ల శంకరయ్య, పేగడ కిషన్, ఎగడ ఆంజనేయులు, అడిగొప్పుల లింగమూర్తి, శ్రీరాముల శంకర్, శంకరయ్య, వోద్నల రమేష్, మద్ది సదయ్య పాల్గొన్నారు.

# గాంధారిఖిల్లాను ఎకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దుతాం

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్**



**ప్రజాపక్షం / మందమర్రి ః** చారిత్రక నేపథ్యం ఉన్న గాంధారిఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని, స్థానికులకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. బొక్కలగుట్ట గ్రామ సమీపంలోని గాంధారిఖిల్లాను రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ సహకారంతో ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖిల్లాపై తొలిసారిగా ప్రతిష్టించిన పంచలోహ దుర్గామాత విగ్రహానికి ఆయన కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి బోనాల ఊరేగింపుగా వెళ్లి మైసమ్మతల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు 300 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాంత ప్రకృతి అందాలు, చారిత్రక కట్టడాలను పర్యాటకులకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అమ్మవారి కృపతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు భీమ మల్లేష్, వేణంక శ్రీనివాస్, వార్డు సభ్యుడు బలికొండ కిషన్, బిఆర్‌ఎస్ నాయకుడు రాజా రమేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు పొలం సత్యనారాయణ, అలుగుల శ్రీలత, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధానాలలో అన్నదానం



**ప్రజాపక్షం/మల్లాపూర్ః** దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దేవి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ మేరకు గురువారం నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు దాతలు కనుక చంద్రయ్య లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టగా,కనకదుర్గ సేవా సన్నిధి ఆధ్వర్యంలో పాతబ స్టాండ్ నుండి అమ్మవారి ఆలయం వరకు మహిళలు పెద్ద మొత్తంలో బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుల తో ఊరేగింపు చేపట్టి అమ్మవారికీ సమర్పించారు. కాగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించగా, నవదుర్గ, కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మ ణ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు మల్లయ్య, మాజీ జెడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సురేష్ రెడ్డి, మాజీ చైర్మన్ రాజన్న, సేవా సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/వరంగల్ :** మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. హనుమకొండ లోసుబేదారి రెడ్ క్రాస్ భవన్ భారత క్షిపణి పితామహుడు , మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి ని పురస్కరించుకొని గురువారం అబ్దుల్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేవునూరి ఆనంద్ ఆధ్వర్యంలో స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ సమావేశం మందిరంలో పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన వివిధ రంగాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ఉపాధ్యాయులకు, సామాజిక సేవకులకు (22 మంది) కి కలాం ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026, ఆపద కాల సమయంలో ఎక్కువ సార్లు రక్తదానం చేసిన (23 మంది)కి ఎపిజె. అబ్దుల్ కలాం లైఫ్ సేవర్ అవార్డు 2026 అవార్డులు అందించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డిటిఓ ఆకవరం శ్రీనివాస్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ లతో కలిసి అబ్దుల్ కలాంకు పూలమాలలు వేశారు. అనంతరం తలసేమియా చిన్నారుల కోసం యువ నేతాజి ఫౌండేషన్ వరంగల్, ఏపిజె అబ్దుల్ కలాం ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా 33 మంది రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కలాం ఫౌండేషన్ ఫౌండర్ ఆనంద్ దేవూనూరి, కలాం ఫౌండేషన్ కో వ్యవస్థాపకుడు జిమ్మల వీరారెడ్డి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు(స్విమ్మర్ రాజు), గంగోజుల నరేష్, జనగామ జిల్లా బాధ్యులు మీసాల సుధాకర్, ములుగు జిల్లా బాధ్యులు ఇజ్జగిరి ఆగయ్య, కనకరాజు వెంకటరమణ, సుధీర్ , అయిత శ్రీనివాస్, మిమిక్రీ అంజన్ కుమార్, వేణుగోపాల్, పిన్నింటి బాలాజీ, రాజ్ కుమా ర్ , బొట్టు కమలాకర్, గజ్జెల సుమన్, ఊరటి ర వికుమార్, పల్లె రాజి రెడ్డి, మునిగాల రాంప్రసాద్, ఉ ప్పరపల్లి రాజ్ కుమార్, ముస్తఫా రక్తదాతలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగురు):**మండలంలోని ఏకన్నగూడెం గ్రామ శివారులో గోదావరి వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యం కాగా పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు. మృతదేహం మగ వ్యక్తిదని ఆచూకి తెలిసిన వారు ఈ నంబర్ల ( 8712670098, 871253 0036) మీద సంప్రదించవల్సినదిగా వెంకటాపురం ఎస్సై తెలిపారు.

## ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/గూడూరు :** భారత మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మ్యాన్ భారతరత్న డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వాకింగ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా గ్రౌండ్‌లో నిత్యం వాకింగ్ చేస్తూ తోటి వాకర్లుకు ఆదర్శంగా నిలుస్తున్న వయోవృద్ధురాలు సరోజనను అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి పూల బోకే అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈకార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ముక్తవరం సత్యనారాయణ ఉపాధ్యక్షులు మండల వేంకటేశ్వర్లు కార్యదర్శ నూనవత్ వీరన్న గౌరవ సలహాదారులు సంగేపు స్వామి కన్నా వెంకటేశ్వర్లు ఐలబొయిన వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయం

**ప్రజాపక్షం/మంగపేట :** వైద్యం, విద్య, ఉపాధి రంగాల్లో నిరంతర సేవలు.. ప్రజల ఆదరణే తన బలంగా ముందుకు సాగుతుంది అని భూక్యా జంపన్న అన్నారు ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపూర్‌లో బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన 33వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వినియోగించుకున్నారు ఆర్థిక ఇబ్బందులతో కంటి వైద్యం చేయించుకోలేని పేదలకు అండగా నిలవాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కంటి చూపు లోపం ఉన్నవారికి ఉచిత ఆపరేషన్ కొరకు ప్రత్యేక బస్సులో హైదరాబాద్ లో శంకర ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది. కేసీఆర్ కంటి వెలుగు స్ఫూర్తితో పేదలకు వైద్య సేవలు ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, మాజీ ముఖ్య మంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం తనకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. పేదలు, వృద్ధులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో గత రెండున్నర సంవత్సరాలుగా ములుగు నియోజకవర్గంలోని వివిధ



మండలాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కంటి వైద్య శిబిరాలతో పాటు విద్యార్థులకు ఆర్థిక సహాయం, కంప్యూటర్ శిక్షణ, నిరుద్యోగ యువతకు జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి కార్యక్రమాలను కూడా కొనసాగిస్తున్నట్లు వివరించారు. జంపన్న చేస్తున్న సేవలతో మళ్లీ కంటి చూపు పొందుతున్నాం. శిబిరానికి హాజరైన పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి సమస్యలకు సరైన చికిత్స చేయించుకోలేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు. డబ్బులు ఖర్చు చేయలేని పరిస్థితుల్లో మాకు అండగా నిలుస్తూ, మా జీవితాల్లో వెలుగులు నింపుతున్న జంపన్న కి ఎప్పటికీ రుణపడి ఉంటాం" అని లబ్ధిదారులు భావోద్వేగంగా పేర్కొన్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్య

## వైభవంగా సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/మెదక్ :** వేద పండితుల మంత్రోచరణాలు భక్తుల జయజయ ధ్వానాల మధ్య మెదక్ పట్టణంలోని కుమ్మరిగడ్డ అనాది హనుమాన్ దేవాలయంలో శ్రీ సంతోషిమాత 41 వ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం ఆలయంలో సంతోషిమాతకు అభిషేకం, దుర్గామాతకు పంచామృతాభిషేకం, అనంతరం చండీ హవనం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో లలిత సహస్రనామ పారాయణం, కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా భవానీ



మాత మాలదారులు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అరునార్తి వెంకట రమణ, భట్టి ఉదయ్, రా రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు వీరేశం, వేద పండితులు భరత్ శర్మ, వైద్య రాజు, వైద్య శ్రీనివాస్, మధుసూదన్, దోర్భల రాజమౌళి, ప్రసాద్, సాయి సుధీర్, స్థానికులు గౌత శేఖర్, అరునార్తి చంద్ర శేఖర్, తొడుపునూరి హరినాథ్, పెండ్యాల చంద్రమోహన్ పాల్గొన్నారు.

# కార్మిక బోర్డులో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి

### మూడేళ్లలో 500 కోట్ల అక్రమాలు

**ప్రజాపక్షం/ నర్సంపేట:** భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో జరిగిన అవినీతిపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ అన్నారు. బిఆర్‌టియూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ అవినీతి వెనుక రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అనుచరులకి సంబంధించి ముంబై కి చెందిన ట్రయల్ బ్లేజర్ ఇన్సూరెన్స్ బ్రోకర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి 2025 జూన్ 22న జీవో నెంబర్ 12 జారీ చేసి 346 కోట్లు చెల్లించారు. సంక్షేమ బోర్డు చైర్మన్, కమిటీ తీర్మానం లేకుండా ఒక్క రూపాయి కూడా




విడుదల చేయడానికి వీలులేదని చట్టంలో ఉన్న బోర్డు చైర్మన్ లేని సమయంలో కార్మిక శాఖ కమిషనర్ ,ముఖ్య కార్యదర్శి ల పై ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వ ఇన్సూరెన్స్ అయిన ఎల్ఐసి, ఎస్‌బిఐ లాంటి సంస్థలు ఉన్న ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పజెప్పి అవినీతికి పాల్పడ్డారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో సంక్షేమ బోర్డు పథకాలన్నీ లేబర్ శాఖ ద్వారా కార్మిక కుటుంబాలకు అందేలా ప్రమాదంలో మరణించిన, సహజ మరణం చెందిన ,కార్మికుడి కూతురు పెళ్లి, డెలివరీ అయిన వారికి నేరుగా లేబర్ శాఖ ద్వారా లబ్ధి జరిగేది. కానీ ఇప్పుడు ప్రవేట్ సంస్థలకు అప్పజెప్పడం వల్ల ఈ ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాల కాలంలో రూ.500 కోట్ల అవినీతి జరిగిందని, దీనిపై సుప్రీం కోర్టు సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి బాధ్యుల పైన తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. నేడు కమిషనర్ కార్యాలయం ముట్టడిలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గణిపాక రాజశేఖర్, అశోక్, కృష్ణ పాల్గొన్నారు.

## పరికిబండలో పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కారం



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** గ్రామ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుధ్య కార్మికులను గ్రామ సర్పంచ్ మోతిబాయి లక్ష్మ ణ్ సింగ్ అభినందించారు. మనోహరాబాద్ మండలంలోని పరికిబండ గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు గురువారం ప్రత్యేకంగా సన్మానించి దసరా పండుగను పురస్కరించుకొని నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో, పరిశుభ్రతలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని సర్పంచ్ పేర్కొన్నారు. వారి నిస్వార్థ సేవలను,కష్టాన్ని గుర్తించి ఈ కానుక అందజేసినట్లు ఆయన తెలిపారు. సమాజం కోసం వారు పడుతున్న శ్రమకు ఈ చిన్న గౌరవం అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లుట్లలో శివపార్వతుల కల్యాణం.... కమనీయం



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని పిల్లుట్ల గ్రామంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భవాని ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం మాలదారులు శ్రీదుర్గాభవాని ఉత్సవకమిటి సభ్యులు సహాయ సహకారాలతో వైభవంగా గ్రామ పురోహితులు శాస్త్రుల చండికాశర్మ మంత్రోచ్చరణల మధ్య ఆద్యాత్మిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ఘనంగా నిర్వహించారు. కళ్యాణ వేడుకలతో గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది. అమ్మవారి కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు అంసాన్‌పల్లి రాఘవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కుటుంబసభ్యులు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల సర్పంచ్ బుర్ర మురళీగౌడ్, శ్రీదుర్గాభవాని ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## దేవాలయ భూమి అక్రమంగా పట్టా చేసుకున్నారని ఫిర్యాదు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామ గౌడ సంఘానికి చెందిన ఎల్లమ్మ దేవాలయ భూమిని అక్రమంగా తమ పేరిట నమోదు చేసుకున్నారని ఆరోపిస్తూ గ్రామ గౌడ కులస్తులు గురువారం అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎల్లమ్మ దేవాలయానికి సంబంధించిన మూడు ఎకరాల భూమిని గ్రామానికి చెందిన చింతల లక్ష్మి, భర్త నాగరాజు, చింతల పుష్ప, భర్త యాదగిరి తమ పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేసి, భూమి రికార్డులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గత పదేళ్లుగా ఈ భూమికి సంబంధించిన రైతుబంధు నిధులు సైతం వారి ఖాతాల్లో జమ అవుతున్నాయని ఆరోపిస్తూ, రైతుబంధు చెల్లింపులను నిలిపివేయాలని కోరుతూ మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డికి కూడా వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి శ్రీనివాస్ గౌడ్, బి. యాద గౌడ్, జె. నారా గౌడ్, బి. బిక్షపతి గౌడ్, జె. మహేందర్ గౌడ్, ఏ. యాదా గౌడ్, చిన్న శ్రీనివాస్ గౌడ్, పర్శ గౌడ్, బల్ నర్సా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.